
SRI KRISHNA SAI FILMS
శ్రీ కృష్ణసాయి ఫిలింస్ వారి
మాయామోహిని
నిర్మాత.... యర్రా అప్పారావు
దర్శకత్వం.. హున్సూరు కృష్ణమూర్తి
పూర్ణా రిలీజ్..

న టీ న టు లు

రాజశ్రీ, హారిని, లీలావతి, జయశ్రీ, ఉదయకుమార్, నరశింహరాజు, అశ్వద్ధ్, యం. పి. శంకర్, శ్రీరంగా మొ॥ వారు.

నే ప ధ్య గా య కు లు

పి. లీల, జిక్కి, యస్. జానకి, యస్. రాజలక్ష్మి, స్వర్ణలత, మాధవపెద్ది, పిఠాపురం

టె క్ని షి య న్లు

మాటలు, పాటలు	...	అనిసెట్టి.
సంగీతం	...	రాజన్, నాగేంద్ర
కళ	...	బి. సి. బాబు
స్టంటు	...	శివయ్య
నృత్యం	...	ఎ. కె. ఛోప్రా, రతన్ కుమార్
పబ్లిసిటీ	...	రామదాసు కె.
ప్రెస్ పబ్లిసిటీ	...	నవీన్, శ్రీకృష్ణ.
స్టిల్సు	...	చిట్టిబాబు.
శబ్దగ్రహణం	...	డి. మోహనసుందరం
ఎడిటింగ్	...	బి. గోపాలరావు
ఛాయాగ్రహణం	...	ఆర్. మధు.

స్టూడియో : గోల్డెన్ సినీ స్టూడియోస్ మద్రాసు-26.

నిర్మాత

య ర్రా అ ప్పా రా వు.

దర్శకుడు

హు న్సూ రు కృ ష్ణ మూ ర్తి

పూర్ణా రిలీజ్

మాయా మోహిని - కథాసంగ్రహం

ఒక మాయలాడి వ్యామోహం, మంత్రగాని కుయుక్తులూ, ఒక మహా సాధ్వి మాంగల్యాని అన్యాయం చెయ్యలేవు...

ఏకనాధుడనే మునీశ్వరుడు తన తపస్సుకు విఘ్నం కలిగించిన నాగపుత్రి రత్నకుమారిని భూలోకంలో జన్మించవలసినదిగా శపిస్తాడు. అందుకు రత్నకుమారి తండ్రి నాగరాజు ఏకనాధుని పశువుగాను, అతని కుమారుడూ పసివాడు అయిన జయకీర్తిని ఇరవై నాలవ యేడు గడిచి శ్రావణ పౌర్ణమి నాటి రాత్రి మరణిస్తాడని శపిస్తాడు. ఏకనాధుడు పశువుగా మారిపోతాడు.

దుఃఖంతో కృశిస్తున్న జయుని తల్లి అతన్ని విద్యాభ్యాసం కోసం శివానందుని వద్దకు పంపుతుంది. అక్కడ జయుడు యువకుడై సకల కళా పారంగతుడయ్యే నాటికి అతని సహాధ్యాయిని, గురువు శివానందుని పుత్రిక అయిన మోహిని అతనిపై తనకు గల ప్రేమను వెలిబుచ్చి కామించమంటుంది. గురుపుత్రిక సోదరితో సమాన మనియు, ఆమెను ప్రేమిస్తే పంచ మహా పాతకములు చుట్టుకుంటాయని చెప్పి అతడు మోహిని ప్రేమను తృణీకరిస్తాడు. ఆమె ఆ నేరం అతనికే ఆపాదించి, అతడు సర్వవిద్యలూ మరిచి పోయేట్లు తన తండ్రి శివానందుని చేత శపింప చేస్తుంది. శాపానికి గురియైన జయకీర్తి తన మిత్రుడు బైరాగితో సహా వెళ్ళిపోయి తల్లితో జరిగిన విషయం చెప్పి తన తండ్రి శాప విమోచనకై ప్రయత్నిస్తానని దేశాటన బయలు దేరుతాడు.

ఇది యిట్లుండగా అక్కడ ఏకనాధునిచే శపింపబడిన నాగపుత్రి రత్నకుమారి చంద్రగిరి మహారాజ దంపతులకు జన్మించి యుక్త వయస్కురాలవుతుంది. రత్నకుమారి పుట్టిన తరువాత చంద్రగిరి మహారాజు మరణిస్తాడు. మహామంత్రి రత్నకుమారిని తన కుమారునికిచ్చి వివాహం జరిపించుటకు రాణి అమోదంతో నిర్ణయిస్తాడు. ఆ సమయానికే అక్కడకు వచ్చిన జయకీర్తి, బైరాగీ అన్ని విధాలా జయునివలెనున్న మంత్రి కుమారుడు గౌరీపతిని చూచి ఆశ్చర్యపడతారు. గౌరీపతి మందబుద్ధి మూర్ఛరోగి. లగ్నం సమయానికి అతడు మూర్ఛపోవడంవలన మహామంత్రి ఆందోళనపడి జయకీర్తిని గౌరీపతి లాగ నటించి యువరాణి రత్నకుమారిని వివాహమాడి తన కుమారుని కుపకారం చెయ్యమనియు, తన గౌరవం

కాపాడమనయు అర్ధిస్తాడు. జయకీర్తి అంగీకరించగా రత్నకుమారికి తనకు వైభవంగా వివాహం జరుగుతుంది. కాని జయకీర్తి ఆ రాత్రి రత్నకుమారి వద్ద నిజం చెప్పి తను పరదేశి ననియు, గౌరీపతిని కాదనియు అంటాడు. అతడు ఎవరైనా అగ్ని సాక్షిగా పెండ్లాడిన వాడు గనుక అతడే తనకు భర్తని రత్నకుమారి విన్నవిస్తుంది. ఆ రాత్రే శ్రావణ పౌర్ణమి రాత్రి. నాగరాజు శాప ప్రకారం యమదూత జయుని ప్రాణాలు తీసుకు పోవడానికి ప్రయత్నించగా మహాభక్తురాలైన రత్న జగదాంబను ప్రార్ధించి తన అర్ధాయువిచ్చి భర్తను బ్రతికించుకుంటుంది.

మోహిని దివ్య దృష్టితో జయుడెక్కడున్నదీ గ్రహించి అతనిపై పగ తీర్చుకోవాలనుకుంటుంది. ఇంతలో ఒకానొక భయంకరమైన గుహలో అగ్నిసమాధిలో మహత్తర శక్తులు సాధించిన మార్తాండుడనే మాంత్రికుడు, మహాకాళి ముందు నూరు నాట్యాలు జరిపి ప్రపంచాన్ని హస్తగతం చేసుకోవాలనే స్వార్ధంతో మోహినిని బంధించి తనగుహకు తీసుకుని వెడతాడు. జయకీర్తిని తన వశం చేసుకోవడానికి మోహిని మార్తాండుని సహాయం అర్ధిస్తుంది. రత్నకుమారి లేని సమయంలో అంతఃపురంలో ప్రవేశించి జయుని తన కోర్కె మన్నించి ప్రేమించమంటుంది. జయకీర్తి మోహినిని మందలించి తన ప్రాణాలు పోయినా ఆమె వాంఛను తీర్చలేనని చెప్పగా, తన మంత్ర శక్తితో పాముగా మారి అతన్ని కాటు వేసి కురూపిగా మార్చుతుంది. ఇదే సమయమని మహామంత్రి జయకీర్తిని అంతఃపురం నుండి వెళ్లగొట్టి తన కుమారుడైన గౌరీపతినే భర్తగా స్వీకరించమని రత్నకుమారిని ఆదేశిస్తాడు. ఆమె గౌరీపతి తన భర్త కాదని తిరస్కరించి జయకీర్తిని వెదుకుటకై బయలు దేరుతుంది.

బైరాగి కూడ జయకీర్తి కోసం వెతుకుతూ వెళ్ళి ఒక గుహలో తల మొండెం వేరుగా వున్న యువతిని బ్రతికిస్తాడు. ఆమె ఒక ఉంగరాన్ని అతనికిచ్చి "గుంగ్ డక్" అంటే కోరిన చోటుకు వెళ్ళవచ్చని చెప్తుంది. ఆ ఉంగరం సహాయంతో బైరాగి మంత్రి వద్దకు వెళ్ళి జరిగిన విషయం తెలుసుకుని జయుని జాడ తెలుసు కొనుటకై బయలు దేరుతాడు.

భర్తను వెతుకుతూ బయలుదేరిన రత్నకుమారి శివానందుని యోగ మహిమ వలన మోహినిని రప్పించి తిరిగి తన భర్తకు నిజరూపం వచ్చేటట్లు చేస్తుంది. శివానందుని ఆదేశాను

సారం, జయకీర్తి తన తండ్రి శాప విముక్తికై తన భార్య రత్న కుమారితో సహా మహా భక్తురాలయిన ఉదయగిరి మహారాణి మంగళాదేవిని ఆశ్రయిస్తారు. మోహిని, జయుడూ రత్నకుమారీ మంగళాదేవి వద్ద యున్నట్లు తెలుసుకుని మార్తాండుని పంపిస్తుంది. మార్తాండుడు మంగళాదేవిని చూచి మోహించి బంధించి తీసుకుని వస్తాడు. జయకీర్తి ఆమెను రక్షించే నిమిత్తం గుహాలో మార్తాండునితో యుద్ధం చేసి అతనిని సంహరించి మంగళాదేవిని రక్షిస్తాడు. ఇంతలో మోహిని మంగళాదేవి దేహంలో ప్రవేశించి జయకీర్తిని వశం చేసుకోవాలని ప్రయత్నిస్తుంది, అతడు నిరాకరించగా తన భర్త వద్దకు తీసుకెళ్ళమని చెప్పి అతనిపై నిందమోపి తన భర్తకు చెప్పి ఉరిశిక్ష వేయిస్తుంది. ఆ కోపంలో రత్నకుమారి చేతులు నరికి వేస్తుంది. ఉరివేయబడిన శవాన్ని మళ్ళీ బ్రతికించి తాను మోహినిగా మారి ప్రేమించి కామించమంటుంది. జయుడు నిరాకరించగా అతన్ని పువ్వుగా మార్చి వేస్తుంది.

పువ్వుగా మారిన జయకీర్తిని బైరాగి, గుహాలో ఉన్న అమృత జలంతో మళ్ళీ మనిషిగా మారుస్తాడు. జయకీర్తి మోహిని నిజరూపం బయట పెట్టే నిమిత్తం ఉదయగిరికి రాగా, మంగళాదేవి శరీరంలో యున్న మోహిని తన భర్తను జయకీర్తి మీదకి యుద్ధానికి పురిగొల్పుతుంది. వారిద్దరి పోరాటం భయంకరంగా పరిణమిస్తుంది. ఈలోగా రత్నకుమారి అడవి మృగాలకు బలియై చనిపోయిందని మహామంత్రి ప్రకటించి తన కుమారుడు గౌరీపతికి పట్టాభిషేకం చేయటాన్కి మహారాణిని అంగీకరింప చేస్తాడు.

* మహామంత్రి పన్నాగం ఫలించి తన కుమారుని పట్టాభిషేకం జరుగుతుందా ?
* రత్నకుమారికి తిరిగి చేతులు వస్తాయా ? ఆమె పతిభక్తి జయకీర్తిని రక్షిస్తుందా ?
* జయకీర్తి మంగళాదేవి భర్తల పోరాటం ఏవిధంగా పరిణమిస్తుంది ?
* మాయా మోహిని జయకీర్తునిపై తన పగ తీర్చుకుంటుందా ?
* జయకీర్తుని తండ్రి శాప విముక్తుడౌతాడా ?

మొదలగు విషయములు మా వెండి తెరపై చూడండి !

పాటలు

1 పాట   పాడినవారు : ఎస్. రాజలక్ష్మి.

రాణి : సర్వేశు దయవలన
జనన మందిన తల్లి !
భవ్య సుఖ సంపదల
విలసిల్లు మా తల్లి ! ॥సర్వే॥

నీ మందహాసాలె
సంతోష సుధ లొలుకు
నీచూపె ప్రసరించు
మా యింట వెలుగులను ! ॥సర్వే॥

చదువందు సరస్వతివి
సంపదల హరి సతివి
శక్తిలో శ్రీగౌరి!
నా తల్లి నీ వేలే! ॥సర్వే॥

నూరేళ్ళ నీకీర్తి
నిలిచేను ఈ జగతి
ఈరేడు లోకాలు
నీ పేర ధ్యానించు ॥సర్వే॥

2 శ్లోకం   పాడినవారు : పి. లీల.

రత్న : యావిద్యా శివకేశవాది జననీ
యా వై జగన్మోహినీ !
యా బ్రహ్మాది పిపీలి కాంత
జగదానందైక సంధాయిని
యా పంచ ప్రణవ ద్విరేఫ నళినీ
యా చిత్కళా మాలినీ!
సా పాయాత్పర దేవతా భగవతీ!
శ్రీ రాజ రాజేశ్వరీ!

3 పద్యం   పాడినవారు : పి. లీల.

రత్న : అమృత మూర్తియే నాకు
నాథుడని తలంచినానో,
బ్రతుకు విషయమై నేడు
బాధలలో మునిగితినో!

దేహాన గంధమ్ము తడియారనే లేదే,
తలయందు చల్లినా అక్షతలు పోలేదే,
కళ్యాణ సూచకం కంకణం విడలేదే
ఇంతలోనే నాకు వైధవ్య మేలమ్మా!
ఈ అబల గాజులే మట్టిలో కలిపేవో,
నీ ముత్తైదువుల కుంకుమలె చెరిపేవో
నాదు మాంగల్యం కాపాడలేకున్నా!
సర్వమంగళ నీమహత్యం ఇంతేనా!
కరుణా కనవో తల్లీ!

4 పాట పాడినవారు : స్వర్ణలత, పి. నాగేశ్వరరావు.

సుకు : ఎవరు ఎవరు నీవెవరు?
ఏవయ్యా మీది ఏఊరు?
బ్రతికున్న వారు ఈ గుహకు రారు
వచ్చినా మరలి పోరు
భై : ఆ......ఆ......ఆహా ఏ ఏ ఏ ఎవరు ఎవరు నీ వెవరు?
నినుచూడ మనసు మది కోరు!
ఇటు కేలరారు బ్రతికున్న వారు ॥ఇట
ఈగుట్టు తెలుపు రెవరు?
సుకు : చూడు చూడు నేనిందు
భై : ఎందు?
సుకు : చెట్టునందు
భై : ఆ - మింగిలిందో?
సుకు : చూడు చూడు నే నిందు
నీ వెనుక నిలచి నేనుందు

బై : అయ్యో యొ్యా యొ్యా
మగువ కాను ఇది భూతరాణి ఇది
మనిషి దొరికితే మ్రింగు ॥మగువ॥

సుకు : అయ్యో చిట్టీబావా నన్నె కనవా
చిన్న మాట వినవా!

బై : ఏ ఏ ఏ ఎవరు? ఎవరు? నీ వెవరు?
నిను చూడ మనసు బహుకోరు
ఇటకేల రారు బ్రతికున్నవారు ॥ఇట॥
ఆగుట్టు తెలిపి తీరు

సుకు : దేవకాంత నేనయ్యా నాకు జీవ మివ్వు బావయ్యా

బై : దేవకాంతవో? దయ్యానివో!
నాదు భ్రాంతివో నీవు?

సుకు : పిచ్చివాడనువ్ భీతి జెందకోయ్
పెండ్లియాడుమా నన్ను!

బై : శిరసు ఇచ్చుటా మొండెమిచ్చుటా!
పెండ్లి దేనితో పిల్లా

సుకు : అయ్యో చిట్టీ బావా నన్ను చూడు
కలుపవోయి రెండు!

బై : తలా మొండెం ఎలాకలుస్తాయంటావె?

సుకు : ఆచేతిలో ఉంగరం తీసుకో
గుంగడక్ అను కలుసుకుంటై!

బై : గుంగడక్

సుకు : ఎవరు ఎవరు? నీ వెవరు?

బై : వయ్యారి మీది ఏవూరు?

సుకు : బ్రతికున్నవారు ఇటరా నేరారు

బై : ఆగుట్టు తెలిపి తీరు

5 పాట పాడినవారు : జిక్కి.

మోహిని : అందంచిందే కన్నె ఆశించెనోయి నిన్నే
విరహం తీర సౌఖ్యం మీరా
నన్నూ చేరవో
నా చెలిమీ చేయవో!
నేనే నీకు తోడు, కనులార నన్నే చూడు,

వలపులు నించు కౌగిట జేర్చు
హృదిలో మోహం వెలయించు
నాహృదిలో ప్రణయం పొంగించు!
చక్కని పడతీ సరసములందే
అనురాగాలే చిలుకునులే
నాఆశే తీరునులే! ||అందం||
నాలో పూచిన ప్రేమ
నీ చెంతను దాచగ తరమా!
ప్రియుడవు నీవే, ప్రేయసి నేనే,
మాటలు నేడే కలిపేనా
నామనసున నిన్నే నిలిపేనా!

6 పాట పాడినవారు : ఎస్. జానకి

మోహిని : గిల్ గిల్ గిల్ గిల్ ఘిలుక్కు
గజ్జెల ఘనుక్కు, గాజులె ఘలుక్కు, ఘలుక్కు
ఆహెనో హూ!
మోహం పండే మోజులు నిండే
మధురానందపు డోలలలో
ఉయ్యాల లూగవో ||అందం||
ఘిల్ ఘిల్ - ఘిల్ ఘిల్ - ఆ... ఆ... ఆ......!
గిల్ గిల్ గిల్ ఘిలుక్కు - గజ్జెల ఘనుక్కు
గాజులె ఘలుక్కు ఆహెనో హూ!
కన్నెయ నిన్ను కోరవచ్చె నోహూ! ఆ...
వింత వింత అందములె అర్పింతులే
చెంతజేరి నాట్యమాడి కవ్వింతులే ||గిల్ గిల్||
చల్లనయిన నీదుమాట
స్వర్గమును జేర్చుబాట
దయచూడవో నను, దరి చేర్చవో!
సొగసులో నాకు జోడు
జగతిని లేదు నేడు
కనవే వోహూ నన్ను కాంక్షించవో!
మోహిని నటించె
మునులను జయించె
నీపై నేనే గెలువలేనటో యీ!

చక్కని వయారి
సొగసుల మిఠారి
ప్రీతితో పిల్చిన కనవేలనోయ్ !
సుందరాంగినోయి, కరుణ చూపించవోయ్ !
వింత వింత అందములె అర్పింతులే
చెంతజేరి నాట్య మాడి కవ్వింతులే
చెంతజేరి నాట్యమాడి కవ్వింతులే ॥గిల్ గిల్॥
తేనెలూరు గానమందు
దివ్య సౌఖ్యముల యందు
తేలింతునోయ్, నిన్ను లాలింతునోయ్ !
కన్నె మనసు తెలియవోయి
కౌగిలందు చేరవోయి
ఆలించవోయ్, మాట ఆలించవోయ్ !
ఒట్టు పెట్టినానోయి, తాళికట్ట వేలోయి,
ప్రేమింతు పూజింతు స్వీకరించవోయ్ !
చక్కని వయారి సొగసుల మిఠారి,
ప్రీతితో పిల్చిన కనవేలనోయ్,
సుందరాంగినోయి కరుణ చూపించవోయ్
వింత వింత అందములె అర్పింతులే
చెంతజేరి నాట్యమాడి కవ్వింతులే ॥గిల్ గిల్॥

7 పాట పాడినవారు : పి.లీల, మాధవపెద్ది.

మంగళ : పాహిమాం ఫణిరాజా !
జయ : పాహిమాం ఫణిరాజా !
మంగళ : పాహిమాం సురతేజా !
జయ : పాహిమాం సురతేజా !
మంగళ : పాహిమాం పాహిమాం !
నిర్మలాత్మతో జేతు నీ పాదపూజా !
జయ : పాహిమాం పాహిమాం
నిర్మలాత్మతో జేతు నీ పాదపూజా !
మంగళ : కావవో నాగరాజా !
కావవో సత్యతేజా !

కరుణామయ కామిత ఫలదాతా :

జయ : కావవో నాగరాజా !
కావవో నవ్యతేజా !
కరుణామయ కామితఫలదాతా !

మంగళ : ప్రీతి మీరగా నిను గొలువా

జయ : భక్తబాంధవుడ దయగనవా !

మంగళ : లోకమాన్యుడవు నీవైనా,

జయ : దీనమానవుల కనరాదా !

ఇద్దరు : కావవో నాగరాజా !
కావవో నవ్యతేజా !
కరుణామయ కామితఫలదాతా !

జయ : శోకమందు విలపించేనా
భక్తినీర అర్థించేనా
నీవ భువిని నాప్రాపూ.
తండ్రి కీయవో నిజరూపూ

ఇద్దరు : కావవో నాగరాజా !
కావవో నవ్యతేజా !
కరుణామయ కామిత ఫలదాతా !

మంగళ . మహిత శోభయై జగతి వెలుగునీ
కీర్తి నాగ్యతి ఫణిరాజా !

జయ : పితృ దేవుని శోకదగ్ధుని
ప్రీతిచూడు మహారాజా !

మంగళ : కావవో నాగరాజా !

జయ : కావవో నవ్యతేజా !

ఇద్దరు : నాగరాజా ! నవ్యతేజా !

శాంతి ప్రెస్, విజయవాడ-2.

